భవిత

**డా॥ ఈడుపుగంటి పద్మజారాణి**

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.

జ్యోతిష్య వాస్తు పండితురాలు

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814

www.padmajaastro.com



# వ్యవసాయం-జ్యోతిష్యం

ఇక వాణిజ్య పంటలు: అరటి, కొబ్బరి, మామిడి, ఫలవృక్షాలు, రొయ్యల పెంపకం మొదలైనవి. ఇందులో రొయ్యలు వాణిజ్య పంట అయితే సట్టా వ్యాపారం కిందికి వస్తుంది. దానికి పంచమ స్థాన బలం అవసరం. వీటికోసం అశ్వని, రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తర త్రయం, హస్త, స్వాతి, అనూరాధ, మూల, రేవతి నక్షత్రాలు, సోమ, బుధ, గురు, శుక్ర వారాలు, మేష, వృషభ, మిధున, కర్కాటక, మకర, మీన, వృశ్చిక లగ్నాలు, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి, పౌర్ణమి మంచి తిథులుగా ప్రారంభించాలి.

సట్టా వ్యాపారం అయిన రొయ్యలు విదేశాలకు ఎగుమతి చేస్తూ వాణిజ్య రంగా డబ్బు గణిస్తున్నారు. దానికి పంచమ స్థానం, అధిపతి మొదలైన వానికి కుజ సంబంధం పనికి రాదు. ఎవరైనా ఈ వ్యాపారం ప్రారంభిస్తే పంచమంలో గురువుంటే 'లక్షలు' రాహువు ఉంటే 'వేలు' యురేనస్ ఉంటే 'కోట్లు', నెప్ట్యూన్ ఉంటే 'వందల కోట్లు' సంపాదిస్తారు.





అంటే ఏ వ్యాపారం అయినా వ్యవసాయ ప్రధానంగా చేసేటపుడు జ్యోతిష్యాని సంప్రదించి ముహూర్తం అనుసరిస్తే వారికి అన్ని విధాలా యోగదాయకంగా ఉంటుంది. సరియైన ముహూర్త జ్ఞానం లేకుండా నక్షత్రాలు, తిథులు, లగ్నాలు, గ్రహబలం చూడకుండా మొదలు పెడితే ఇబ్బందులు పడే అవకాశాలుంటాయి.

వ్యవసాయమే ముఖ్యాధారమైన భారతదేశంలో ప్రతి పనికి మంచి రోజు చూసే సంప్రదాయం వలన రైతులలో సైతం జ్యోతిషాంశాల ఆచరణ అధికంగా కనిపిస్తున్నది.

శ్రీఖర నామ సంవత్సర ఫలము:

ఈ సంవత్సరం రాజు, రసాధిపతి 'చంద్రుడు', మంత్రి గురుడు, సేనాధిపతి, అర్ఘాధిపతి, మేఘాధిపతి బుధుడు, సస్య, నీరసాధిపతులు రవి, ధాన్యాధిపతి శుక్రుడు, నవ నాయకుల యందు 7 ఆధిపత్యాలు శుభులకి, ఉపనాయకులు 30 మందిలో 22 ఆధిపత్యాలు శుభులకి వచ్చాయి. దీని వలన సర్వసస్యములలో 16 వీసములకి 11 వీసాలు బాగా ఫలిస్తాయి అనే సూచన. పశుపాలకుడు కృష్ణుడు, పశువులను దొడ్డి పెట్టువాడు, విడిపించువాడు బలరాముడు, ఇవి శుభులకే వచ్చాయి. తొలకరి పంట మేలుగా ఉంటుంది. మెట్ట భూములు, ఎర్ర ధాన్యాలు, పొట్టు ధాన్యాలు, ఎర్రని భూములు బాగా పుష్కలంగా ఫలించగలవు.

'అన్నదాత కష్టానికి ప్రతిఫలం కనిపించటానికి సరియైన ముహూర్తం యందు పనులు ప్రారంభించాలి'.. విజయం పొందాలి. ■





మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ............................ పుట్టిన తేదీ : ..............................

పుట్టిన సమయం : ...................... పుట్టిన వూరు (మండలం) : .............

ప్రశ్న : ............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత' 'సూర్య' ఆదివారం సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఫ్యాక్స్: 040 2360 0024. sunday@suryaa.com